జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 03-4-2025 పేజీలు : 7

# వలస కార్మికుల పిల్లలకు ఇంగ్లీషులో బోధన

-కార్మికులు పిల్లలను పాఠశాలకు పంపించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి) వలస కార్మికుల పిల్లలు తల్లిదండ్రులతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నందున వారికి ఇంగ్లీషులో బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

మిగతా 2లో...

# కాయ్ రాజా కాయ్



జమ్మికుంట, ఏప్రిల్ 2 :ఐపీఎల్ మ్యాచ్‌లు జోరుగా కొనసాగుతున్నాయి. కోట్లాది మంది క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోతున్నారు. మరి కొందరు స్టేడియంలకు వెళ్లి మ్యాచ్‌లను తిలకిస్తున్నారు. ప్రతీ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. అదే తీరుగా బెట్టింగుల జోరూ కొనసాగుతోంది. బెట్టిం గ్‌లు నిర్వహించేందుకు బుకీలు, ఫంటర్‌లు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. గతంలో బెట్టింగ్‌లకు పాల్పడిన వారితో పాటు, బాగా తెలిసిన వారిని ఆకర్షిస్తున్నారు. బంతి బంతికీ బెట్టింగ్ చేస్తున్నారు. మ్యాచ్ చూస్తూనే ఓవర్‌లో ఇన్ని పరుగులు వస్తాయని, ఇన్ని సిక్స్‌లు, ఫోర్‌లు కొడ్తారని, ఓ బ్యాట్స్‌మెన్ అత్యధిక స్కోర్ చేస్తాడని, బౌలర్ ఇన్ని వికెట్లు తీస్తాడని, మొదటి బ్యాటింగ్ చేసిన జట్టు ఇంత స్కోర్ చేస్తుందని, ఏ బంతికి ఔట్ అవుతాడని.. ఇలా మ్యాచ్‌లో ప్రతి అంశంపైన బెట్టింగులు నిర్వహిస్తూ యువకులను ఆకర్షిస్తున్నారు. ఇలా రహస్యంగా బెట్టింగులు కొనసాగిస్తూ నిర్వాహకులు కోట్ల రూపాయలు దండుకుంటుండగా, పందేలు కాస్తున్న వారు మాత్రం సర్వం కోల్పోతున్నారు. మ్యాచ్ ప్రారంభం కంటే ముందే ఏ జట్టు గెలుస్తుం దనే అంశంపై బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. మరి కొందరు మ్యాచ్ కొనసాగుతుండగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నా రు. అందుకు పట్టణాల శివారుల్లో ఉన్న కొన్ని ఛాయ్ హొటళ్లు బెట్టింగులకు అడ్డాగా మారినట్లు తెలుస్తోంది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్లలో మ్యాచ్‌లు చూస్తూ బెట్లు కడుతున్నారు. మరికొందరు హొటళ్లు, లాడ్జింగ్‌లలో గదులను అద్దెకు తీసుకుని, టీవీల్లో మ్యా చ్‌లను చూస్తూ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇప్పటి కే రెండు, మూడు పర్యాయాలు బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడిన జమ్మికుంటకు చెందిన ఓ యువకు డు సొంతంగా యాప్‌లను క్రియేట్ చేసి, ప్రస్తుతం ఆన్‌లైన్లో బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

- ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న యువత
- సొంతంగా యాప్‌లనుక్రియేట్ చేసుకున్న నిర్వాహకులు
- టీకొట్లు, హొటళ్లు, లాడ్జింగులే అడ్డాలు

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



6 లో..

# ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

4 లో..



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి ఈనెల 4 నుండి జరగనున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

# వలస కార్మికుల పిల్లలకు ఇంగ్లీషులో బోధన

## -కార్మికులు పిల్లలను పాఠశాలకు పంపించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి)**
వలస కార్మికుల పిల్లలు తల్లిదండ్రులతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నందున వారికి ఇంగ్లీషులో బోధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతిలో చదువుతున్న సుమారు వంద మంది వలస కార్మికుల పిల్లలకు కలెక్టర్ పమేలా సత్పతి స్కూల్ బ్యాగులు, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల్లో 500 మందికి పైగా కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, డ్రాయింగ్ బుక్స్, క్రయాన్స్, స్టేషనరీ అందించామని తెలిపారు. వారు పనిచేస్తున్న ఇండస్ట్రీల యజమానుల సహకారంతో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందజేస్తామని అన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని అన్నారు. పిల్లలకు గణితంతో పాటు ఇంగ్లీష్ నేర్పించాలని ఆదేశించారు. కార్మికులు వారి పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలలకు పంపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలో మొగ్ధంపూర్, బొమ్మకల్, చెర్లబూత్కూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వలస కార్మికుల పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు. కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి ఎంఈఓ రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

## - సందేలా కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఐఎన్టియుసి ఆర్జి-3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ కుటుంబాన్ని బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల సందెల కుమార్ నానమ్మ సందెల కనకమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో, రామగిరి మండలం బేగంపేట గ్రామంలోనీ వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంథని డివిజన్ యూత్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, కొరకప్పుల తులసిరామ్ గౌడ్, మాదాసి శ్రీనివాస్, తీగల రాయమల్లు, మోహన్, సందేలా పోచమల్లు, కాసార్ల స్వామి, చింతం మహేందర్, సందెల కృష్ణమూర్తి, సందెల శ్రీనివాస్, సందెల రమేష్, రామినేని తిరుపతి, రామినేని రవి, శ్రీధర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్స్ కేటాయింపులో ఆర్జీ-3 అధికారుల ఇష్టారాజ్యం

## - బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్




**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో క్వార్టర్స్ కేటాయింపులో అధికారులు తమ ఇష్టారాజ్యాన్ని ప్రదర్శిస్తున్నారని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హతలు ఉన్న కార్మికులకు ఇప్పటివరకు "చక్క"గా క్వార్టర్స్ కేటాయించకుండా, "ప్రత్యేక అనుభవం" ఉన్నవారికి "పక్క"గా కేటాయిస్తున్నారని విమర్శించారు. కేటాయించాల్సిన క్వార్టర్స్ వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాల్సి ఉండగా, నోటీస్ బోర్డు మాత్రమే మిగిలి, సమాచారమంతా గాలిలో కలిసిపోయినా చందంగా ఆర్జీ-3 అధికారులు పనితీరు గాలి రాతల్లా మారుతున్నాయని అన్నారు. ఆర్జి 3 లోని క్వార్టర్స్ కు సంబంధించిన ఈ ప్రత్యేక సౌలభ్యం గురించి ప్రశ్నించిన కార్మికులకు సస్పెన్షన్, చార్జ్ షీట్ వంటి "ఉపహారాలు" అందజేస్తున్నారని మండల బీజేపీ నేతలు మండిపడ్డారు. అంతేగాక, గుర్తింపు, ప్రాతినిధ్య యూనియన్ నాయకులు మౌనం దాల్చడంతో, అధికారుల అవినీతి "అంతులేని దారులు" తొక్కుతోందన్నారు. బొగ్గు గనుల్లో పనిచేస్తూ కష్టపడి సింగరేణి సంస్థను లాభాల్లో నడిపిస్తున్న కార్మిల కార్మికుల కష్టార్జితానికి ఫలితంగా న్యాయంగా రావాల్సిన క్వార్టర్ల కేటాయింపు విషయంలో అవకతవకలకు పాల్పడుతూ, కొందరు అధికారులు తమ స్వలాభం కోసం అర్హులైన కార్మికులను బలిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఆర్జీ-3లో క్వార్టర్స్ కేటాయింపు వ్యవహారం స్పందించి, విజిలెన్స్ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, నాగరాజు, మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రథమోత్సవ్ (వార్షికోత్సవ వేడుకలు)




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి):**
విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి కలిగించాలని, వాటిలో పాల్గొనటానికి ప్రోత్సాహం అందించి సమాజం పట్ల పట్టు సాధించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "ప్రథమోత్సవ్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సంప్రదాయాన్ని పాటిస్తూ సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఆచరించి,జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకగా కార్యక్రమాన్ని విద్యార్థుల కేరింతల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సాధన చేస్తూ విశ్లేషిస్తూ వివిధ విషయాలలో పట్టు సాధించి సమాజంలో అత్యుత్తమంగా స్థిరపడాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విశేషంగా కృషిచేసి వారికి మంచి పేరు తీసుకురావాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో గత 35 సంవత్సరాలుగా విద్యారంగా అభివృద్ధికై ఎనిలేని కృషి చేస్తున్నదని,విద్యార్థులకు అన్ని రకాలుగా వసతులను కల్పించి విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.ప్రతి విద్యార్థి సమాజంలో పై చేయి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు.వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు నిర్వహించినటువంటి వివిధ పోటీ పరీక్షలలో , ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకలు ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి):** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ కోతిరాంపూర్ లోని గాంధీ విగ్రహం నుండి ఘనంగా ప్రారంభించి 9,10,31,32,50 డివిజన్ల మీదుగా కొనసాగించి కమాన్ కూడలి వద్ద ముగించారు. ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ





అధ్యక్షుడై వంద సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా జై బాపు అని పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేడ్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అందుకే జై భీమ్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా జై సంవిధాన్ అభియాన్ పేరుతో ప్రజల్లోకి వెళు న్నామని అన్నారు. ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,%ాజ% సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్యా,గంగుల దిలీప్, కోడూరి రవీందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్స్ భోమన్న, ఉమాపతి, నీతికుంట యాదన్న, సరిల్లా ప్రసాద్, బుచ్చి రెడ్డి,గంట కళ్యాణి శ్రీనివాస్,చెర్ల పద్మ, మహాదేవుని భార్గవి, వంగల సాగర్,నవాబ్ భాయ్, దన్న సింగ్, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్

### రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య యాత్రకాంగ్రెస్ పార్టీ నాయకులు పురుమల్ల శ్రీనివాస్

**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 02,ప్రజాజ్యోతి,:** రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య యాత్ర కొనసాగిస్తున్నట్లు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ అన్నారు,బుధవారం కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామంలో,కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,కరీంనగర్ సుడా చైర్మన్ శ్రీ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి,కొత్తపల్లి మండల కో-ఆర్డినేటర్ కర్ర సత్యప్రసన్నా రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి హాజరై పాదయాత్ర నిర్వహించారు,ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవర్తిస్తుందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం అని అన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడడంతో పాటు ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించి రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు,అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన,ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్






అధ్యక్షులు సాయిని తిరుపతి,కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్,కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్,వివిధ గ్రామాల అధ్యక్షులు,కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వమే ఉచిత రేషన్ అందిస్తుంది

### -బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ

**కోనరావుపేట,ఏప్రిల్02,(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందజేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు.బుధవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రేషన్ డీలర్లు ప్రతి లబ్ధిదారునికి ప్రింట్ తీసి ఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒక్కరికి 5 కిలోల రేషన్ బియ్యాన్ని అందిస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో ఇచ్చి మొత్తం తామే ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటుకున్నారు. నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరికి ఉచిత రేషన్ బియ్యం అందజేయాలని ఉద్దేశంతో కరోనా తో బాధపడుతున్న ప్రజలకు



సహాయంగా అప్పటి నుండి దేశమంతా ఉచిత రేషన్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆసరి దేవరాజ్ యాదవ్,వెలిశాల రవి,గంగయ్య, వెంకటేష్,సతీష్ గోపి,హరీష్, నికిత్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు సాగు నీరు చేరేలా చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఎస్సారెస్పీ కాల్వలను తనిఖీ చేసి పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ,** ఏప్రిల్- 02: చివరి ఆయకట్టు వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్, పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం రంగాపూర్ 43.5 కిమీ వద్ద ఎస్సారెస్పీ డీ 83 కాలువ ను , కమాన్ పూర్ మండలం గుండారం వద్ద ఆర్.ఎస్.బీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడ పోలాలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. కాల్వలో సిల్ట్ తొలగింపు, చిన్న చిన్న మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందిస్తే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎస్. ఈ. సత్య రాజ్ చంద్ర, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కే .శ్రీనివాస్,ఈ.ఈ . మంథని బలరామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సన్న బియ్యంపై కేంద్రానిదే ఘనత

### - మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్




**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం సబ్సిడీకి పూర్తిగా కేంద్రమే భారం భరిస్తోందని అన్నారు. మండల బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం స్వల్ప సబ్సిడీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. కేంద్రం ఐదు కిలోల సబ్సిడీ అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానిపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కరోనా కాలం నుంచి ఐదేళ్లుగా ఉచిత రేషన్ అందించడంలో మోదీ ప్రభుత్వానిదే ఘనత అని, రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి ఫోటో తప్పనిసరిగా ఉంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర పథకాల పేర్లు మార్చి ప్రజలను మోసం చేయడం కుదరదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, బిజెపి సీనియర్ నాయకులు నాంసాని మహేష్ తో పాటు కందుల రమేష్, చిదురాల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

## -ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి (** ఈనెల 4 నుండి జరగనున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం ఇల్లందకుంట తహసిల్దార్కార్యాలయంలో బుధవారం జరిగింది.బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 16 వరకు ఇల్లందకుంట దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు అంతరాయం లేకుండా చూడాలని, అధిక లోటును దృష్టిలో ఉంచుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులు వివిధ మార్గాల ద్వారా వచ్చే అవకాశం ఉన్నందున సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీకేడ్లు, లైటింగ్, తాగునీటి సదుపాయంలో





ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. జిల్లాతో పాటు ఇతర జిల్లా నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించాలని సూచించారు. స్వామివారి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా లైవ్ టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని అన్నారు. ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఇల్లందకుంట దేవస్థానం అతి పెద్దదని అన్నారు. ఈసారి సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి భక్తుడికి భోజనం, తాగునీరు అందిస్తామని తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఉత్సవాల కోసం 6 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు వెయ్యి వాహనాలు పార్కింగ్ చేయవచ్చని అన్నారు. సీసీ కెమెరాలతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫోల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రమేష్, ఏసీపి శ్రీనివాస్, ఆలయ ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

# పూసాల స్మశాన వాటిక లో వసతులు లేక ఇబ్బందులు.

**సుల్తానాబాద్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల స్మశాన వాటిక అద్వాన్నంగా తయారయింది టిఆర్ఎస్ నాయకులు పురం రమణ అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా పూ సాల గ్రామ ప్రజలు గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు వెళ్లాలంటే జంకె పరిస్థితి దాపురించింది. కనీసం పూసాల స్మశాన వాటికకు వెళ్లాలంటే రహదారి కూడా లేకపోవడం ఒక కారణమైతే అక్కడ కరెంటు లేక, మంచినీటి సౌకర్యం లేక ప్రజలు దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారు. అంత్యక్రియలు అయిన తర్వాత స్నానం చేస్తామంటే నీళ్లు లేక ట్యాంకర్ తెప్పించుకొని స్నానాలు చేసే పరిస్థితి దాపురమైంది. గతంలో అక్కడ రెండు గదులు నిర్మించిన నీళ్లలో మునిగిపోయి అవి వాడే పరిస్థితి లేదు. మున్సిపల్ పూసాల పరిధిలో దాదాపు మున్సిపల్ కు 50 రైస్ మిల్లుల నుండి పన్ను వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా మసాలా గ్రామ ప్రజల ఇంటి పన్ను తో పాటు నీటి పన్ను కూడా చెల్లించడం జరుగుతుందని అయినా కానీ పూసాల స్మశాన వాటిక అభివృద్ధి ఎందుకు నోచుకోవడం లేదంటూ పూసల గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎంతోమంది అధికారులకు ప్రజాప్రతినిధులకు పూసాల గ్రామ స్మశాన వాటిక పరిస్థితిని వినతి పత్రాల ద్వారా సమర్పించిన కూడా ఏ ఒక్కరు స్మశాన వాటిక అభివృద్ధిపై దృష్టి సారించలేకపోవడం దురదృష్టకరం. గ్రామాలలో స్మశాన వాటికలు అన్ని అంగులతో కూడిన నిర్మాణాలు జరిగిన, పూసల స్మశాన వాటిక నిర్మాణంలో ఎందుకు అలసత్వం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి దాపురించింది. జిల్లా కలెక్టర్ గారు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పూసల స్మశాన వాటికకు కరెంటు తో పాటు నీటి సౌకర్యం రోడ్డు సౌకర్యం కల్పించాలని, అన్ని హంగులతో కూడిన స్మశాన వాటిక నిర్మాణం చేయాలని కోరారు లేనియెడల సోమవారం రోజున పూసల గ్రామ ప్రజలందరితో కలిసి రాస్తారోక కార్యక్రమానికి పూనుకుంటామని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో పూసల కుంట మీదుగా ఉన్నటువంటి పాత రహదారిని మరమ్మత్తులు చేయించి ప్రజలు నడవడానికి ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అసలే ఎండాకాలం కావడంతో అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో అంత్యక్రియలకు వెళ్లిన ప్రజల పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు.

# సింగరేణి ప్రభావంపై రాజపూర్ గ్రామ సర్వే

### - మంత్రి శ్రీధర్ బాబు చర్యలు



**రామగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**రాజపూర్ గ్రామ ప్రజలు సింగరేణి కార్యకలాపాల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు తక్షణ చర్యలు చేపట్టారు. గత శనివారం గ్రామాన్ని సందర్శించిన ఆయన, ప్రజల సమస్యలను నేరుగా విని, వారి ఇళ్లలో ఏర్పడిన పగుళ్లను పరిశీలించారు. గ్రామ స్థితిగతులను పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్న ఆయన, జిల్లా కలెక్టర్ కోయ.శ్రీహర్ష నీ రాజపూర్ గ్రామంపై సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక అందించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కోయ.శ్రీహర్ష మంథని ఆర్డిఓ సురేష్, రామగిరి ఎమ్మార్వో పి. సుమన్ లను తక్షణ సర్వే నిర్వహించాలని సూచించారు. దీని ఫలితంగా రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎస్సిసి, సింగరేణి అధికారులతో కూడిన బృందం బుధవారం గ్రామాన్ని సందర్శించి, ఇళ్లకు జరిగిన నష్టాన్ని అధ్యయనం చేసింది. ఇప్పటివరకు 50కి పైగా ఇండ్లను సర్వే చేసి, ఇంటి యజమానుల వివరాలను నమోదు చేశారు. మిగతా ఇళ్లను త్వరితగతిన పరిశీలించి, నివేదికను కలెక్టర్ కీ సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు చొరవతో గ్రామస్థుల సమస్యలు పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నాయనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**... విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ**

**పెద్దపెల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు**

**మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ -02 :**ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని తెలిపారు. ఏప్రిల్ నెలలో పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థుల హాజరు






నమోదు చేసే లో సాఫ్ట్వేర్ క్షేత్ర స్థాయిలో పంపాలని, వీటి ద్వారా విద్యార్థులు హాజరు నమోదు చేస్తూ బిల్లుల తయారీ చర్యలు చేపడుతామని అన్నారు.రాష్ట్రంలో ముందస్తుగా పెద్దపెల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా లోని పాఠశాలలకు లాగిన్ ఐడి లు తయారు చేసి అందిస్తే ప్రతి రోజూ హజరు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**టోకేన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి**

**ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి**

**24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -02:** యాసంగి మార్కెటింగ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కోనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని నిర్వాహకులు గుర్తించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు . గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి , సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు.

జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని, కొనుగోలు లో ఎక్కడ ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గతం కంటే ఈసారి అధికంగా ధాన్యం దిగుబడి వస్తుందని, 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన 24 గంటలలో ధాన్యం తరలింపు జరిగేలా అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనా తో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టుల ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు , మొదలగు వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ముందు వచ్చిన రైతులకు ముందుగానే కాంటా పెట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎక్కడ కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు. ప్రభుత్వం నుంచి రైస్ మిల్లులకు ఎటువంటి పెండింగ్ అంశాలు లేకుండా సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఐకేపి కేంద్రాల్లో ఎక్కడా కోతలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల లోగా డబ్బులు పడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాలిందిని , డి.సి.ఓ. శ్రీ మాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖని లో ఘనంగా కామాక్షి దేవి, ఏకామ్రేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కామాక్షి దేవి శ్రీ మహమ్మాయిదేవి),ఏకామ్రేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోదావరిఖని జనగామ లోని కామాక్షి దేవి ఆలయంలోఅభిషేకాలుఅర్చనలు,ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వీరాచారి ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి కళ్యాణం నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మానాలి ఠాకూర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రామగిరి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి రాయమల్లు భార్య రమాదేవి బుధవారం మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు రాయమల్లునీ పరామర్శించి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం రాయమల్లు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## గవర్నర్ ను కలిసిన కోలేటి

**గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిశారు. బుధవారం హైదరాబాద్ రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. పూల బోకెను,తిరుమల శ్రీవారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.



# ప్రజాస్వామ్యంలో తప్పులను ప్రశ్నిస్తే దాడుల..

## - దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి..

## సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్..

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి):**ఏప్రిల్ 2: మార్చి 30 తారీఖున అశోక్ పైన జరిగిన దాడి ని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్ అన్నారు. బుధవారం నాడు ఆయన అశోక్ ఇంటికి వెళ్లి పరామర్శించారు అనంతం మాట్లాడుతూ సమాజంలో ప్రజలకోసం,ప్రజా ఆస్తులను కాపాడడం కోసమే సిపిఎం పార్టీ కార్యకర్తలు నిరంతరం పనిచేస్తారు ఇలాంటి తరుణంలో అక్రమాలను వెలికితీస్తున్నాడనితో అశోక్ గారిపై దాడి జరిగినట్టుగా స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇట్లాంటి దాడులు జరగకుండా పోలీస్ శాఖ , ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా మద్యానికి బానిసై బెల్టు షాపులో నిర్వహణ కారణంగా అనేకమంది ఆవేశాలతో దాడులకు చేస్తున్నారు గ్రామాలలో సంబంధిత అధికారులు గానీ పోలీస్ యంత్రాంగం గ్రామాలను స్వయంగా సందర్శించి నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మళ్లీ భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకునేవిధంగా గ్రామాలలో మద్యం విచ్చలవిడిగా



అమ్మేందుకు వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని మ సంబంధిత అధికారులను జరుగుతుందన్నారు జరుగుతుందన్నారు. అశోక్ పైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి ముత్యంరావు సిపిఎం నాయకులు మొదటి శ్రావణ్, తాండ్ర అంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా

## ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 02:**

పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 413 చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని, పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాలు తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని కలెక్టర్ తెలిపారు.నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు





షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

## ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం

## సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 , (ప్రజాజ్యోతి):**

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని సూచించారు.ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందని అన్నారు.అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ సూచించారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# నాణ్యమైన భోజనాన్ని కష్టమర్లకు అందించాలి

## ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 02:**

క్యాంటీన్ కు వచ్చే కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా



మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో క్యాంటీన్ కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది, ఇతర కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. క్యాంటీన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటు క్వాలిటీ మైంటైన్ చేయడం, పరిసరాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని, అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఏ. ఓ . శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బురుజు రుజువు

**కొనరావుపేట, ఏప్రిల్ 2:(ప్రజజ్యోతి):** గతానికి ఈ బురుజు రుజువు తెలంగాణలోని పల్లెల్లో ఈ ఎత్తయిన రాతి బురుజులు కనిపిస్తూనే ఉంటాయి గత పాలకుల పాలనకు చిహ్నంగా నిలుస్తుంటాయి అప్పటి పాలకులు తమ ఆధీనంలోని ప్రాంతానికి రక్షణ వ్యవస్థ లో భాగంగా వీటిని నిర్మించారు దీనిపై సెంట్రీ గార్డు విధులు నిర్వర్తించేవాడు శత్రువులను గమనిస్తూ వారి దాడిని తిప్పికొట్టేందుకు ఈ



బురుజులు నిర్మించారని చరిత్ర చెబుతోంది అయితే కొనరో పేట మండలంలోని నిమ్మ పెల్లి గ్రామంలో బురుజుకు గ్రామస్తులు కొత్త శోభ నిర్వర్తించారు జాతీయ జెండా రంగులు వేసి మధ్యలో అశోక చక్రం ఆవిష్కరించారు నేటి తరంలో జాతీయ భావాన్ని రూపొందించారు బురుజుపై జాతీయ రంగులు వేయించారు ఊరు నడి మధ్యలో ఉన్న ఈ బురుజు జాతీయ జెండా రంగులు అద్దుకొని తన దీవిని ప్రదర్శిస్తోంది.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి

### జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -02:**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి జ్యోతి పాల్గొని ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి , జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ, గౌడ సంఘ ప్రతినిధులు బాలసాని వెంకటేశం గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండలో సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చొప్పదండి, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):**
మండలంలోని ఆర్నకొండ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా తో సహా బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉందన్నారు. ఇట్టి నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా అలాగే మహాత్మగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** అన్ని రంగాల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లో రాజీవ్ రహదారి నుండి పూసాల రోడ్డు వరకు రూ.1.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రోడ్డు పై డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణంలో అన్ని ప్రధాన రోడ్లను, కూడలిలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు.శివాలయం నుండి శాంతినగర్ వరకు, అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పూర్తి పారదర్శకంగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు.పట్టణంలో రోడ్ల వెడల్పుకు సహకరించిన ఆయా ఇంటి యజమానులను ఆయన అభినందించారు. ప్రజల సౌలభ్యం కోసమే రోడ్ల వెడల్పు చేపట్టడం జరిగిందని, ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశంలో చరిత్ర సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలక సతీష్ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు బిరుదు కృష్ణ, పన్నాల రాములు అమరిశెట్టి తిరుపతి దున్నపోతుల రాజయ్య చింతల రాజు అన్నమనేని కొండలరావు దేవేందర్ రావు , మార్కెట్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

**- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........**

**-రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి ),:** ఏప్రిల్ 2: సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ



న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలుః**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఖ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) �da ( ఎ), ఢ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నేం %×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.